# తొలి అక్షరం

చైర్మెన్ & ఎడిటర్ పస్తం సైదులు

## తెలుగు దినపత్రిక

Epapper www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు సంపుటి : 01 సంచిక - 211 పేజీలు - 6 ఆదివారం 23 జూన్ 2024



## విలేకరులు కావలెను

**తొలి అక్షరం తెలుగు దిన పత్రిక**

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాధరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు. సీనియర్లకు పాధ్రాన్యం, కొత్తవారికి కూడా అవకాశం,నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.





**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 22 :** బసవతారకం ఆస్పత్రి లక్షలాది మందికి సేవలందిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. బసవతారకం ఆస్పత్రిని దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దారని కొనియాడారు. పేదలకు సేవలందించాలని 1988లో ఆలోచన వచ్చిందని, నిస్వార్థంగా పేదలకు సేవలందించేందుకు ఆస్పత్రిని నిర్మించారన్నారు. బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రి 24వ వార్షికోత్సవం కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మేనేజింగ్ ట్రస్టీ, ఎపి టిడిపి ఎంఎల్ఎ బాలకృష్ణ, ఎంపి భరత్ పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని సిఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడారు. శంషాబాద్ లో హెల్త్ టూరిజం హబ్‌ను ఏర్పాటు చేయాలని యోచిస్తున్నాన్నారు. ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో అభివృద్ధిలో పోటీపడే అవకాశం తనకు వచ్చిందని,

వివరాలు 2లో

# బసవతారకం ఆస్పత్రి లక్షలాది మందికి సేవలందిస్తోంది: సీఎం రేవంత్




రేవంత్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత 2024 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణకు వచ్చిన డైరెక్ట్ ఫారెన్ ఇన్వెస్టిమెంట్ అక్షరాలా 3 బిలియన్ డాలర్ లు...

కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉండి, కేటీఆర్ సూటు బూటు వేసుకుని షోపుటప్ చేసినా 2023 వ ఆర్థిక సంవత్సరంలో

Show more

In a year of decline in FDI, Gujarat, TN and Telangana buck the trend

DATA FOCUS

# పెట్టుబడుల వృద్ధితో కేటీఆర్ పై ట్రోల్స్..

## - ట్విట్టర్‌లో స్ట్రాంగ్ రిప్లై ఇచ్చిన కేటీఆర్

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 22 :** డైరెక్ట్ ఫారెన్ ఇన్వెస్టిమెంట్ లలో శాతం పరంగా అన్ని రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణ అత్యధిక వృద్ధి సాధించిందని వస్తున్న వార్తలపై కేటీఆర్ ట్విట్టర్ వేదికగా స్పందించారు.పెట్టుబడుల వృద్ధిపై కేటీఆర్ సూటుబూటు వేసి తిరిగిన రాలేదని, కాంగ్రెస్ శ్రేణులు చేస్తున్న ట్రోల్స్ పై స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత 2024 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణకు వచ్చిన డైరెక్ట్ ఫారెన్ ఇన్వెస్టిమెంట్ అక్షరాలా 3 బిలియన్ డాలర్ లు అని, కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉండి, కేటీఆర్ సూటు బూటు వేసుకుని షోపుటప్ చేసినా 2023 వ ఆర్థిక సంవత్సరంలో తెలంగాణకు వచ్చిన డైరెక్ట్ ఫారెన్ ఇన్వెస్టిమెంట్ కేవలం 1.3 బిలియన్ డాలర్ లు మాత్రమేనని కేటీఆర్ పై సోషల్ మీడియాలో తెగ ట్రోల్స్ వస్తున్నాయి. అంతేగాక కాంగ్రెస్ వచ్చాక కంపెనీలు తరలిపోతున్నాయని కేటీఆర్ చేసిన తప్పుడు ప్రచారానికి "చెంప చెళ్లు" మనే వాస్తవం ఇది అని కాంగ్రెస్ శ్రేణులు నెట్టింట ప్రచారం చేస్తున్నారు.దీనిపై కేటీఆర్ స్పందిస్తూ.. గతంలో పెట్టుబడులు వచ్చినట్లు ఉన్న పేపర్ క్లిప్పింగ్ లను ఆధారాలుగా షేర్ చేస్తూ స్ట్రాంగ్ రిప్లై ఇచ్చారు. దీనిపై ఎఫ్‌డిఐలు క్షీణించిన ఒక సంవత్సరంలో, గుజరాత్, తమిళనాడుతో పాటు తెలంగాణ కూడా ఈ ధోరణిని బక్ చేయగలిగింది అని తెలిపారు. 2024 ఆర్థిక సంవత్సరం మొత్తంగా ఎఫ్‌డీఐ ప్రవాహాలకు సంబంధించినంత వరకు భారతదేశానికి ప్రతికూలంగా ఉందని, అందుకే గుజరాత్, తమిళనాడు మరియు తెలంగాణ 2024 ఆర్థిక సంవత్సరంలో ఎఫ్‌డీఐలో 55%, 12% మరియు 130% వృద్ధిని సాధించాయయని అన్నారు. అలాగే 2022-23 ఆర్థిక సంవత్సరంలో అమెజాన్ వెబ్ సేవల పెట్టుబడి రూ.36,300 కోట్లు, మైక్రోసాఫ్ట్ రూ.16 వేల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయని, అవి 2023-2024 ఆర్థిక సంవత్సరంలో కార్య రూపం దాల్చడంతో..శాతంలోవృద్ధి పరంగా తెలంగాణ అత్యధికంగా ఉందని కేటీఆర్ స్పష్టం చేశారు.



## - కేంద్ర క్యాబినెట్, బొగ్గు, గనుల మంత్రిత్వ శాఖ మంత్రి కిషన్‌రెడ్డి

# సింగరేణి విషయంలో కేంద్రాన్ని విమర్శిస్తే సహించేది లేదు

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 22 :**

కేంద్రమంత్రిగా సింగరేణికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని కిషన్‌రెడ్డి తెలిపారు. శనివారం హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. "సింగరేణి కార్మికులకు అన్ని రకాలుగా అండగా ఉంటా. సింగరేణిని రక్షించాల్సిన బాధ్యత 49 శాతం వాటా ఉన్న కేంద్రంపై కూడా ఉంది. ఆ సంస్థకు లాభం చేకూర్చే పని కేసీఆర్, కేటీఆర్, భారాస ప్రభుత్వం ఏనాడూ చేయలేదు. ఉద్యోగులకు, కార్మికులకు సొంత ఇంటి పథకం అంటూ మభ్యపెట్టారు. వైద్య సదుపాయం, కాంట్రాక్ట్ కార్మికుల రైగ్యులరైజ్, కోల్ ఇండియా కార్మికుల తరహా జీతాలు వంటి హామీలన్నీ తుంగలో తొక్కారు. తెలంగాణ బిడ్డగా సింగరేణి ప్రయోజనాలే నాకు ముఖ్యం. వేర్వేరు రాష్ట్రాల్లో ఏ ప్రభుత్వం ఉన్నా సరే సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతా.రానున్న రోజుల్లో మనం కూడా ఆత్మనిర్భర్‌ను స్ఫూర్తిగా తీసుకొని సొంత కాళ్లపై నిలబడాలి. దేశంలో బొగ్గు ఉత్పత్తి మరింత పెరగాల్సి ఉంది. ఆ దిశగా నరేంద్రమోదీ ప్రభుత్వం పనిచేస్తోంది. అభివృద్ధికి అడ్డుపడొద్దని ప్రతిపక్షాలకు విజ్ఞప్తి చేస్తున్నా. త్వరలోనే సింగరేణికి సంబంధించిన అన్ని అంశాలపై సమీక్ష నిర్వహిస్తా. కోల్ ఇండియా కూడా వేలంలో పాల్గొంటోంది. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం చట్టం చేశాం. రాష్ట్రంలోని బొగ్గు గనులకు వేలం వేసుకోవాలని కేంద్రం ఎన్నోసార్లు చెప్పినప్పటికీ పట్టించుకోలేదు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా రూ.2వేల కోట్ల ఆదాయం కోల్పోయాం. చట్టంతో మాకేం సంబంధం అని ఇవాళ భారాస నేతలు మాట్లాడుతున్నారు. చట్టం చేసిన సమయంలో వారు సభలోనే ఉన్నారు. దానికి మద్దతు ప్రకటించారు. సింగరేణి విషయంలో ప్రశ్నిస్తున్న నేతలు మైన్స్ వేలంలో ఎందుకు పాల్గొనలేదో సమాధానం చెప్పాలి. ఐరన్ వోర్, సున్నపురాయి గనులకు వేలం వేయకుండా నిర్లక్ష్యం చేశారు. ఓడిపోయామనే బాధలో కేటీఆర్ ఇష్టానుసారం మాట్లాడుతున్నారు. ఆయన వ్యాఖ్యలపై జాలి చూపించాలి" అని కిషన్‌రెడ్డి అన్నారు.

# 50 ఏళ్ల వడ్డీ రహిత రుణాలను వినియోగించుకోండి: సీతారామన్




**తొలి అక్షరం/దిల్లీ,జూన్ 22 :** రాష్ట్రాల ఆర్థికాభివృద్ధికి కేంద్రం మద్దతు ఎప్పుడూ ఉంటుందని కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు.ముందస్తు బడ్జెట్ సన్నాహక సమావేశాలుల్లో భాగంగా వివిధ రాష్ట్రాల, కేంద్ర పాలిత ప్రాంతాల ఆర్థిక మంత్రులతో దిల్లీలో ఆమె భేటీ అయ్యారు. 2024-25 బడ్జెట్ రూపకల్పనపై వారి సూచనలు, సలహాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సకాలంలో జీఎస్టీ బకాయిల చెల్లింపు, పన్నుల పంపిణీ ద్వారా రాష్ట్రాల అభివృద్ధికి తోడ్పాటునందిస్తామన్నారు.వివిధ సంస్కరణలు

వివరాలు 2లో

# సీబీఐ విచారణ కోరే దమ్ముందా?

## - సింగరేణి అక్రమాలపై కాంగ్రెస్‌కు కేంద్రమంత్రి సంజయ్ సవాల్



**తొలి అక్షరం/కరీంనగర్,జూన్ 22 :**

సింగరేణిలో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై సీబీఐ విచారణ కోరే దమ్ముందా? అంటూ కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శుక్రవారం కరీంనగర్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. సీబీఐ విచారణ జరిపితే గత ప్రభుత్వ నిర్వాకంతోపాటు సింగరేణి దుస్థితికి కారకులెవరో తేలిపోతుందన్నారు. సింగరేణిని ప్రైవేటీకరించే ప్రసక్తే లేదని, ప్రధాని మోదీ ప్రకటించిన

వివరాలు 2లో

# టూరిజం స్పాట్‌గా ఎల్లమ్మ చెరువు బండ్...

**- హుస్నాబాద్ అభివృద్ధి పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌తో ప్రతిపాదనలు - వర్షాకాలంలో లోపు రోడ్లు పూర్తయ్యేలా చర్యలు - మంత్రి పొన్నం ప్రభాకర్**

**తొలి అక్షరం/హుస్నాబాద్, జూన్ 22 :** హుస్నాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధి పై స్థానిక శాసన సభ్యులు రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. హుస్నాబాద్ మున్సిపాలిటీ లో అభివృద్ధిపై చేయాల్సిన పనులు తదితర పనులపై అధికారుల పవర్ పాయింట్ ప్రజెంటేషన్ నిర్వహించారు. ముందుగా సమావేశంలో గతంలో ఉపయోగించిన పలు బిల్లుల సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. హుస్నాబాద్ లో ఎల్లమ్మ చెరువు బండ్ లో టూరిజం అభివృద్ధి అక్కడ చేపట్టాల్సిన పనులు లవ్ హుస్నాబాద్ ,పిల్లలు ఆడుకోవడానికి కావాల్సినవి , వాకింగ్ ట్రాక్ ,కూర్చోవడానికి బెంచేస్ , రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా గ్లాస్ బ్రిడ్జి , బోటింగ్ ప్లేస్ ,బతుకమ్మ ఘాట్‌లు , వినాయక నిమజ్జనం ప్లేస్ లు తదితర వాటిపై ప్రతిపాదించారు.వీటితో పాటు హుస్నాబాద్ పార్క్ ,అందులో పిల్లలు ఆడుకునే ప్రాంతాలు ,రన్నింగ్ ట్రాక్ , వీటితో పాటు వైకుంఠ దామం పక్కన స్పోర్ట్స్




గ్రౌండ్ ,స్విమ్మింగ్ పూల్ ,ఇండోర్ స్టేడియం ,బాస్కెట్ బాల్ గ్రౌండ్ , చికెన్ ,మటన్ షాపులు ఉండే స్టార్టర్ హౌజ్ ,దోభిఘట్ అభివృద్ధి , తడి ,పొడి చెత్త నిర్వహణ ..తడి చెత్త ద్వారా ఇప్పటికే ఎరువుల నిర్వహణ , ప్లాస్టిక్ ద్వారా టైల్స్ ,కవర్స్ ఇతర మున్సిపాలిటీ లలో ఆదాయ మార్గాలుగా అనుసరిస్తున్న విధానాల పై చర్చించడం జరిగింది. ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ అభివృద్ధి ,మున్సిపల్ నూతన భవనాల పురోగతి పై చర్చించారు.హుస్నాబాద్ లో మూడు రోడ్ల అభివృద్ధి అందులో భాగంగా1. అంబేద్కర్ చౌరస్తా నుండి నాగారం రిడు గోమాత మిల్ వరకు రోడ్ల అభివృద్ధి2. బస్ స్టాండ్ నుండి ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్ వరకు3. మల్లేచెట్టు చౌరస్తా నుండి ఎల్లమ్మ చెరువు వరకు రోడ్ల అభివృద్ధిరోడ్ల కూడల్లలో అలంకరణ ,సెంట్రల్ లైటింగ్ ,3 జంక్షన్ లో అభివృద్ధి ప్రస్తుతం ఉన్న బస్ స్టేషన్ లో మొడరైజేశన్ ఫుడ్ కోర్ట్స్, టాయిలెట్స్ , పార్కింగ్స్, హుస్నాబాద్ లోని నాలుగు ప్రధాన రోడ్లలో వెల్ కమ్ హుస్నాబాద్ ఆర్చీలు , హుస్నాబాద్ మున్సిపాలిటీ లో వచ్చే 30 సంవత్సరాల వరకు ఉండేలా వాటర్ సప్లై ప్లాన్, పెద్ద లైబ్రరీ ,కంప్యూటర్స్ ,సైన్స్ ల్యాబ్ , తదితర వాటిపై ప్రతిపాదనలు చేయడం జరిగింది. వచ్చే 15 రోజుల వ్యవధిలో లిఖిత పూర్వకమైన సవరణలు సలహాలు సూచనలు ఇవ్వాలని సమావేశంలో నిర్ణయించారు. వీటితో పాటు కౌన్సిలర్లు వారి వార్డులల్లో ఉన్న సమస్యలు సమావేశం దృష్టికి తీసుకొచ్చారు.సమావేశం అనంతరం నిర్మాణం లో ఉన్న మున్సిపల్ భవనం , లైబ్రరీ , శిక్షణ కేంద్రం ,ఎసిపి ఆఫీస్ తదితర వాటిపై అధికారులు మున్సిపల్ చైర్మన్ ,కౌన్సిలర్ల తో కలిసి సందర్శించారు.సమావేశంలో మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత ,వైస్ చైర్మన్ అయిలేని అనిత, సిద్దిపేట జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి,అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థల) గరిమా అగర్వాల్,మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్,మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## ఏసీబీ వలలో రెవెన్యూ అధికారి



**తొలి అక్షరం/పఠాన్ చెరువు, జూన్ 22 :** రూ.70వేల లంచం తీసుకుంటూ చిక్కిన ఆర్.ఐసంగారెడి జిల్లా న్యాల్కల్ తహశీల్దార్ కార్యాలయంలో ఆర్.ఐ లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డాడు.జహీరాబాద్ లో నేషనల్ ఇన్వెస్ట్మెంట్ అండ్ మాన్యుఫ్యాక్చరింగ్ జోన్ కి కేటాయించడం కోసం ప్రభుత్వం సేకరించిన అసైన్డ్ భూమికి సంబంధించి చెక్ ఇప్పించేందుకు రెవెన్యూ ఇన్స్పెక్టర్ సంగం దుర్గయ్య ఓ రైతు నుంచి రూ.లక్ష లంచం డిమాండ్ చేశాడు.దీంతో ఆ రైతు ఇదివరకే రూ.30వేలు ముట్టజెప్పాడు.మిగిలిన డబ్బు చెల్లించే క్రమంలో రైతు గణేశూర్ మల్లప్ప ఏసీబీని ఆశ్రయించాడు. దీంతో రూ.70వేలు తీసుకుంటుండగా ఆతన్ని వల పన్ని పట్టుకున్నారు

## డీఎస్సీకి దరఖాస్తుల వెల్లువ

**- ఒక్క పోస్టుకు 25 మంది పోటీ**



**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 22:**తెలంగాణలో వచ్చేనెల 17వ తేదీ నుంచి డీఎస్సీ పరీక్షలు ప్రారంభం కానున్నాయి.రాష్ట్ర వ్యాప్తంగా డీఎస్సీ పరీక్షకు 2,79,956 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు.ఒక్క పోస్టుకు సుమారు 25 మంది పోటీ పడుతున్నట్లు సమాచారం.మొత్తం 11,062 పోస్టుల భర్తీకి విద్యాశాఖ నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే.డీఈడీ,బీఈడీ పూర్తి చేసి టెట్ ఉత్తీర్ణులైనవారు ఎస్జీటీ,ఎస్ఏ రెండు పోస్టులకు దరఖాస్తు చేసుకున్నారు.అలాగే బీఈడీ పూర్తి చేసి టెట్ పాసైన వారు కూడా ఎస్ఏలో రెండు సబ్జెక్టులకు దరఖాస్తు చేసుకున్నారు.వీటి ప్రకారం డీఎస్సీకి పోటీపడే అభ్యర్థుల సంఖ్య 2 లక్షల వరకు ఉంటుందని మొదట విద్యాశాఖ అంచనా వేసింది. అధికంగా హైదరాబాద్ జిల్లా నుంచి 27, 027, నల్గొండ నుంచి 15,610 దరఖాస్తులు వచ్చాయి. నాన్ లోకల్ కోట కింద ఇతర జిల్లా వారు కూడా హైదరాబాద్ లో పెద్దెత్తున దరఖాస్తు చేసుకున్నారు. దీంతో హైదరాబాద్ దర ఖాస్తు ఎక్కువ వచ్చాయి. మేడ్చల్ జిల్లాలో అతి తక్కువగా 2,265 దరఖాస్తులు మాత్రమే వచ్చాయి.దీని తర్వాత జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుంచి 2,828 మంది మాత్రమే దరఖాస్తు చేసుకున్నట్లు విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన వెల్లడించారు.ప్రభుత్వం ఇచ్చిన అవ కాశంలో 23వేల మంది ఎలాంటి ఫీజు చెల్లించకుండానే అప్లయ్ చేసుకున్నట్లు తెలిపారు.

## ఎమ్మెల్యే కుటుంబాన్ని పరామర్శించిన సీఎం రేవంత్ రెడ్డి..



**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 22:** భార్యావియోగంతో దుఖం లో ఉన్న చొప్పదండి శాసనసభ్యుడు మేడిపల్లి సత్యంను వారి నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరామర్శించారు. ఎమ్మెల్యే సతీమణి రూపాదేవి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ధైర్యం చెప్పి పిల్లలను, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మిగతా కుటుంబ సభ్యులు పాల్గొన్నారు



## బసవతారకం ఆస్పత్రి లక్షలాది మందికి సేవలందిస్తోంది: సీఎం రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

చంద్రబాబు 18 గంటలు పని చేసి తాను 12 గంటల పని చేస్తే సరిపోదని, రాష్ట్ర నేతలు, అధికారులు కూడా 18 గంటలు పని చేయాల్సిందేనని స్పష్టం చేశారు. అభివృద్ధిలో తెలుగు రాష్ట్రాలు పోటీపడడంతో పాటు ప్రపంచానికి ఆదర్శంగా నిలవాలన్నారు.

## 50 ఏళ్ల వడ్డీ రహిత రుణాలను వినియోగించుకోండి: సీతారామన్

(మొదటి పేజీ తరువాయి)

చేపట్టేందుకు వీలుగా కేంద్రం అందజేస్తున్న 50 ఏళ్ల వడ్డీ రహిత రుణాలను అన్ని రాష్ట్రాలు వినియోగించుకోవాలని సీతారామన్ కోరారు. అయితే, ఈ పథకం ద్వారా అందిన మొత్తాన్ని పౌర కేంద్రీకృత ప్రాజెక్టుల కోసం వినియోగించాల్సి ఉంటుంది. అయా షరతులకు కట్టుబడి రాష్ట్రాలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చున్నారు. ‘స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్’ పేరిట కేంద్రం ఈ ప్రత్యేక పథకాన్ని తీసుకొచ్చింది. కొవిడ్ అనంతరం రాష్ట్రాలు తమ మూలధన వ్యయాలను పెంచాలన్న ఉద్దేశంతో 2020–21 సంవత్సరంలో ఈ పథకాన్ని తొలుత ప్రవేశపెట్టింది. దీని ద్వారా 50 ఏళ్లకు గానూ వడ్డీలేని రుణాలను రాష్ట్రాలకు అందిస్తారు. ఈ మొత్తాన్ని విద్య, వైద్యం, నీటి పారుదల, మంచినీటి సరఫరా, విద్యుత్, రహదారులు వంటి వాటి కోసం వినియోగించుకోవచ్చు.సమావేశంలో 2024–25 బడ్జెట్‌కు సంబంధించి పలువురు మంత్రులు తమ అభిప్రాయాలను కేంద్ర మంత్రితో పంచుకున్నారు. రాజస్థాన్‌లోని ఈస్టన్ రాజస్థాన్ కెనాల్ ప్రాజెక్ట్, జల్ జీవన్ మిషన్, జాతీయ రాహదారులు, రైల్వే లైన్ల ఏర్పాటుకి రాబోయే బడ్జెట్‌లో నిధుల కేటాయింపును పెంచాలని ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థికశాఖ మంత్రి దియా కుమారి కోరారు. ‘అప్పర్ భద్ర వాటర్ ప్రాజెక్ట్’ కోసం కేంద్రం ప్రకటించిన రూ.5,300 కోట్ల నిధులను విడుదల చేయాలని కర్ణాటక మంత్రి క్రిష్ణ బైరి గౌడ్ విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా గృహ నిర్మాణాల కోసం కేంద్రం ఇస్తున్న వాటాను పట్టణ ప్రాంతాల్లో రూ.1.5 లక్షల నుంచి రూ.5 లక్షలకు, గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.2 లక్షల నుంచి రూ.3 లక్షలకు పెంచాలన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డి అందరికీ ఆదర్శం: నందమూరి బాలకృష్ణ



**తొలి అక్షరం/హైదరాబాద్, జూన్ 22:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అందరికీ ఆదర్శమని హిందూ పురం ఎమ్మెల్యే, బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి చైర్మన్ నందమూరి బాలకృష్ణ అన్నారు.బసవతారకం ఆసుపత్రి సేవల విస్తరణకు సహకరించాలని సీఎం రేవంత్‌రెడ్డిని కొరిన వెంటనే ఆయన అంగీకరించారని తెలిపారు. శనివారం హైదరాబాద్‌లోని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి 24వ వార్షికోత్సవం జరిగింది. తెలం గాణ సీఎం రేవంత్ రెడ్డి, ఆసుపత్రి చైర్మన్ నందమూరి బాలకృష్ణ, ఎంపీ నామా నాగేశ్వరరావు, ప్రముఖ క్యాన్సర్ వైద్యులు నోరి దత్తాత్రేయుడు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ.. క్యాన్సర్ మహమ్మారి ప్రజలను పట్టి పీడిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, మాజీ సీఎం ఎన్.టి.రామారావు దూరదృష్టి కలిగిన వ్యక్తి అని... ఆయన మంచి ఆలోచనతో ఈ ఆసుపత్రిని నిర్మించారని గుర్తు చేశారు. గతంలో బండలతో నిండిన ఈ స్థలంలో బసవతారక ఆసుపత్రి నిర్మించారని.. రోగులకు మంచి సేవలు అందుతున్నాయన్నారు. భారత ప్రధానిగా అటల్ బిహారి వాజ్‌పేయ్ రూ.6 కోట్లు మంజూరు చేసి ఈ ఆసుపత్రి బలోపేతానికి దోహద పడ్డారని నందమూరి బాలకృష్ణ వివరించారు. ఇంత గొప్ప ఆసుపత్రికి చైర్మన్‌గా పని చేయడం తన పూర్వజన్మ సుకృతమని తెలిపారు.మరోవైపు ఆంధ్రప్రదేశ్‌లో ఎమ్మెల్యేగా హిందూపురం ప్రభుత్వాసుపత్రిని అభివృద్ధి చేసి కార్పొరేట్ తరహా వైద్యాన్ని ప్రజలకు అందిస్తున్నామని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో సైతం బసవతారకం ఆసుపత్రి ప్రారంభించనున్నామన్నారు. ఆసుపత్రి నిర్మాణానికి గతంలోనే సీఎం చంద్రబాబు స్థలం కేటాయించిన విషయాన్ని ఈ సందర్భంగా నందమూరి బాలకృష్ణ గుర్తు చేశారు.

## సీబీఐ విచారణ కోరే దమ్ముందా?

(మొదటి పేజీ తరువాయి)

తర్వాత కూడా కాంగ్రెస్, బీఆర్ఎస్ మళ్లీ తప్పుడు ప్రచా రం చేస్తూ ప్రజల్లో అయోమయం సృష్టిస్తున్నాయ ని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ ఆమోదం లేకుండా కేంద్ర ప్రభుత్వం సింగరేణిని ప్రైవేటీకరించడం అ సాధ్యమని స్పష్టం చేశారు. మోదీ రామగుండం వచ్చినప్పుడు సింగరేణిని ప్రైవేటీకరించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారని, సింగరేణిలో కేంద్రానిది 49% వాటా, రాష్ట్రానిది 51% ఉందన్నారు. అట్లాంటప్పుడు సింగరేణి ప్రైవేటీకరించడం ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. సింగరేణి ఈ దుస్థితికి రావడానికి ప్రధాన కారణం నాటి సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వమే అన్నారు. తాడిచర్లలో ఏపీ జెన్‌కోకు ఇస్తే కేసీఆర్ ప్రభుత్వం ప్రైవే ట్ వారికి అప్పగించింది నిజం కాదా? సింగరేణి ని ప్రైవేటీకరించిందే కేసీఆర్ అని ఆరోపించారు.

## ‘లక్ష్మీపుత్రుడు కాదు.. లంక పుత్రుడు’.. పోచారంపై జీవన్ రెడ్డి ఫైర్



**తొలి అక్షరం/హైదరాబాద్, జూన్ 22:** అసెంబ్లీ మాజీ స్పీకర్, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి పార్టీ మార్పు వ్యవహారం తెలంగాణ పాలిటిక్స్‌లో కాక రేపుతోంది.బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్‌కు వీర విధేయుడిలా ఉన్న పోచారం అనుహ్యంగా గులాబీ బాస్‌కు షాక్ ఇచ్చారు. ఎవరూ ఊహించని విధంగా బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన పోచారం అధికార కాంగ్రెస్ పార్టీలోకి జంప్ అయ్యారు. స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి పోచారం ఇంటికి వచ్చి పార్టీలో చేరాలని ఆహ్వానించారు.దీంతో పోచారం ఆయన కొడుకు భాస్కర్ రెడ్డితో కలిసి అధికార పార్టీలో జాయిన్ అయ్యారు. దీంతో పోచారంపై బీఆర్ఎస్ నేతలు భగ్గుమంటున్నారు. పార్టీ అధికారంలో ఉన్న పదేళ్లు వివిధ పదవులు అనుభవించి.. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు వెన్నుపోటు పొడిచారని ఫైర్ అవుతున్నారు. ఈ క్రమంలోనే పోచారం పార్టీ మార్పుపై బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి రియాక్ట్ అయ్యారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీకి, కేసీఆర్‌కు పోచారం శ్రీనివాస్ రెడ్డి ద్రోహం చేశారని ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్‌లో పోచారం పదవులు అనుభవించారని గుర్తు చేశారు.అసెంబ్లీ ఎన్నికల ప్రచార సందర్భంగా పోచారం కుటుంబ సభ్యులపై సీఎం రేవంత్ రెడ్డి నీచంగా మాట్లాడారని, ఇప్పుడు సిగ్గు లేకుండా మళ్లీ ఆయన పార్టీలో చేర్చుకున్నారని ఘాటు విమర్శలు చేశారు. దమ్ముంటే పోచారం ఎమ్మెల్యే పదవికి రాజీనామా మళ్లీ పోటీ చేసి గెలవాలని సవాల్ విసిరారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి గతంలో చంద్రబాబు, కేసీఆర్‌కు ద్రోహం చేశారు.. రేపు రేవంత్ రెడ్డిని కూడా మోసం చేస్తారని అన్నారు. కేసీఆర్ అన్నట్లు పోచారం లక్ష్మీపుత్రుడు కాదని, లంక పుత్రుడని ఎద్దేవా చేశారు.

## మల్టీజోన్ 1లో 19 మంది సీఐల బదిలీ

**తొలి అక్షరం/హైదరాబాద్, జూన్ 22 :** మల్టీజోన్ 1లో 19 మంది సివిల్ సీఐలను బదిలీ చేశారు. అలాగే వెయిటింగ్‌లో ఉన్న వారికి కొత్తగా పోస్టింగ్‌లు ఇచ్చారు. ఈ మేరకు ఐజీ ఏవీ రంగనాథ్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులు తక్షణం అమల్లోకి వస్తాయని చెప్పారు. ఈ బదిలీల్లో ఏడుగురు సీఐలను నేరుగా ఐజీ ఆఫీస్‌లో రిపోర్టు చేయాలని ఆదేశించారు. సత్తుపల్లి గ్రామీణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎన్. వెంకటేశం, ములుగు జిల్లాలో స్పెషల్ బ్రాంచ్‌లో విధులు నిర్వహిస్తున్న సీహెచ్ శ్రీధర్, మెదక్ పట్టణ, రూరల్ ఇన్‌స్పెక్టర్లు ఎస్. దిలీప్ కుమార్, బి. కేశవులు, భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ సీఐ బి. రాజేశ్వర్ రావు ను మల్టీ జోన్ 1 ఐజీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వెయిటింగ్‌లో ఉన్న ఆరుగురికి కొత్తగా పోస్టింగ్ ఇచ్చారు. అలాగే సంబంధిత యూనిట్ అధికారులు ఈ విషయంలో తదుపరి అవసరమైన చర్యలు తీసుకోవాలని, ఆయా ఇన్‌స్పెక్టర్ల రిపోర్టింగ్ తేదీని ఐజీ కార్యాలయానికి తెలియజేయాలని ఐజీ ఏవీ రంగనాథ్ ఆదేశించారు.



# ఇల్లు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**- దోమల నివారణ చర్యలు చేపట్టిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్**



**తొలి అక్షరం/శేరిలింగంపల్లి,జూన్22:** ఇల్లు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ముఖ్యంగా నీటి నిలువలు ఉండకుండా చూసుకోవాలని కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్అన్నారు.శనివారం శేరిలింగంపల్లి 124వ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మ చెరువు పరిసర ప్రాంతాలలో దోమలు విపరీతంగా పెరిగిపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని జయ నగర్ కాలనీ వాసులు సమస్యను స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా కార్పొరేటర్ ఎంటనలజి ఎఇ ఉషారాణి వారి సిబ్బందితో కలిసి ఎల్లమ్మ చెరువులో దోమల నివారణ మందులు పిచికారి చేయిం చారు. లార్వా పెరగకుండా ఉండేలా మస్కిటో లార్వా సైడ్ ఆయిల్ బాల్స్‌ను చెరువులో వేయడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరే టర్ మాట్లాడుతూ.. వర్షాకాలంలో దోమల వల్ల డెంగ్యూ, మలేరియా లాంటి వ్యాధులు సోకె ప్రమాదముందన్నారు. కాబట్టి పిల్లలు పెద్దలు అందరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ ఆయిల్ బాల్స్ వేయడంతో నీటిలో ఆయిల్ ఫామ్ అయ్యి దోమ పిల్లలు చనిపోతాయన్నారు. సమ్మారెడ్డి, షౌకత్ అలీ మున్నా, విష్ణు,వెంకట్ రెడ్డి, ఎంటమాలజీ సూపర్వైజర్ డి.నరసిం హులు, ఎంటమాలజీ సిబ్బందిలు పాల్గొన్నారు.

---

# దివ్యాంగుల హక్కుల పరిరక్షణ సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తాం

**- పాలకుర్తి నియోజకవర్గ దివ్యాంగుల నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక - నియోజకవర్గ దివ్యాంగుల అధ్యక్షురాలు శివరాత్రి సుగుణమ్మ**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),జూన్22:** దివ్యాంగుల హక్కుల పరిరక్షణ, సంక్షేమానికి నిరంతర కృషి చేస్తానని పాలకుర్తి నియోజకవర్గ దివ్యాంగుల అధ్యక్షురాలు శివరాత్రి సుగుణమ్మ అన్నారు.శనివారం తొర్రూరు పట్టణ కేంద్రంలోని పాలకేంద్రంలో స్థానిక కార్యాలయంలో పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు ఆరు మండలాల పాలకుర్తి నియోజకవర్గం దివ్యాంగుల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన నియోజకవర్గ దివ్యాంగుల అధ్యక్షురాలు శివరాత్రి సుగుణమ్మ,ప్రధాన కార్యదర్శి గద్దల స్వామి,గదరి యాదగిరి,ఉపాధ్యక్షులు గుగులోత్ శ్రీనివాస్,కోశాధికారి భూక్య వెంకన్న,కుక్కల విక్రమ్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ మీడియా ఇంచార్జ్ ముసుగు శోభన్,సలహా కార్యదర్శి ఎడమ రామకృష్ణ, పులి సోమ రాములు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎ ా ం ం మాట్లాడుతూ...రాష్ట్రంలోని తమ హక్కుల సాధన కోసం పోరాటం చేస్తామన్నారు.స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి అడుగుజాడలో నడుస్తామని ఈ సందర్భంగా గుర్తు చేశారు.



# తొర్రూర్ పెద్ద చెరువును డిజిటల్ సర్వే చేయాలి

**- పెద్ద చెరువు మినీ ట్యాంక్ బండ్ పనులను ప్రారంభించాలి - చెరువు భూములు కాపాడాలి**
**- తొర్రూర్ పెద్ద చెరువులో భూభాకాసురులు**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),జూన్22:** తొర్రూర్ పట్టణ కేంద్రంలో ఉన్నటువంటి నిజాం కాలం నాటి పెద్ద చెరువును కాపాడాలని ఆమ్ ఆద్మీ పార్టీ విద్యార్థి విభాగం (సివైఎస్-ఎస్),ఏఐఎఫ్డిఎస్ నాయకులు మాలోతు సురేష్ బాబు,అరుణ్ కుమార్ లు కోరారు.డివిజన్ కేంద్రంగా ఏర్పడినటువంటి తొర్రూర్ ప్రాంతం దినదినంగా జనాభా పెరుగుతున్న కొద్ది చెరువు భూమి మీద కన్నేసి చెరువులో ఇండ్లను నిర్మించుకుంటున్నారని ఆరోపించారు.కొంతమంది నాయకులు మున్సిపాలిటీ లో కొంతమంది దళారులు చెరువు భూములను అమ్ముకొని కొనుక్కున్న వారు ఇండ్లు నిర్మించుకున్నారని వాపోయారు.తక్షణమే ఎమ్మెల్యే స్పందించి చెరువు భూములను కాపాడాలని వారి డిమాండ్ చేశారు.తొర్రూర్ పెద్ద చెరువును డిజిటల్ సర్వే చేయించి చెరువు భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని వారు కోరారు. తక్షణమే ఎన్నికల హామీలు ఇచ్చిన పెద్ద చెరువును మినీ ట్యాంక్ బండ్ గా మారుస్తానన్న మాటను ఎమ్మెల్యే పనులు ప్రారంభించాలని కోరారు.పెద్ద చెరువును సుందరీకరణ చేసి విద్యార్థులకు,పిల్లలకు, వృద్ధులకు ఉపయోగపడే విధంగా మార్చాలని వారు ఎమ్మెల్యేకి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు అఖిల్,బాలాజీ,సందీప్, విజయ్‌లు పాల్గొన్నారు.



---

# కాలనీ సమస్యలకు శాశ్వత పరిష్కార దిశగా చర్యలు

**- గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్**





**తొలి అక్షరం/శేరిలింగంపల్లి,జూన్22:** శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని ఖాజాగూడ లో గల సాయి ఐశ్వర్య కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు కాలనీ వాసులతో కలిసి పర్యటించి అక్కడి సమస్యలు అడిగి తెలుసుకునీ సమస్యలపై సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవటం జరుగుతుందని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా తమ కాలనీలో భూగర్భడ్రైనేజీ,మంచినీటి సరఫరా పూర్తయిన ప్రాంతాల్లో సీసీ రోడ్డులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డిని కోరారు.దీంతో అక్కడే ఉన్న అధికారులకు ఆయా సమస్యల పరిష్కారం కోసం తగిన చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఆదేశించారు. స్థానికంగా ఉన్న మురుగు నీటి కాలువ వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవటం జరుగుతుందని,సరైన చర్యలు తీసుకోకపోవటం,శుభ్రం చెయ్యకపోవటం వల్ల తరచూ అనారోగ్య పాలుకావాల్సి వస్తోందని కాలనీ వాసులు కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి దృష్టికి తీసుకుని వచ్చారు.కావున తక్షణమే చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు కోరారు.వెంటనే తగు చర్యలు తీసుకోని మురుగు కాలువ పనులు చేపడాతమని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు.అనంతరం తమ కాలనీలో ఉన్న పార్క్ స్థలంలో ఓపెన్ జిమ్,చిల్డ్రెన్స్ పార్క్, క్రీడా ప్రాంగణం,విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ గచ్చిబౌలి డివిజన్ కార్పొరోటర్ గంగాధర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పర్చే దిశగా పని చేస్తున్నామన్నారు. పక్కా ప్రణాళికతో భవిష్యత్తులో జనాభాకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు.పెరుగుతున్న జనాభా దృశ్య డ్రెయినేజీ పైప్ లైన్ దయా పెంచి లెవల్స్ తో అనుసంధానం చేస్తూ ఒక్క కాలనీ నుండి మరొక కాలనీ కి మధ్యన ఇబ్బందులు తల్లెత్తకుండ పనులు ప్రణాళిక బద్ధంగా అన్ని కాలనీలకు దశలవారీగా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు.ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకోని రావాలని ప్రజలను కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి,డీఈ విశాలాక్షి,ఏఈ జగదీష్,సాయి ఐశ్వర్య రెసిడెంట్స్ వెల్ఫేర్ అస్సోసిషన్ కమిటీ సభ్యులు, ప్రభాకర్,అమిత్ భరద్వాజ్,భాగ్య లక్ష్మి,నర్సింహా మూర్తి,అశోక్ రాజు,రమణి,రామ చంద్ర రావు,విజయ కుమార్,రమణి, సాయి, ఐశ్వర్య, కాలనీ వాసులు రామ్,చందర్ రావు,చిట్టి బాబు, మహేష్, ఈశ్వర్, శ్రీధర్,విజయ్,సతీష్ చంద్ర,మురళి,అతుల్, మనీష్, గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు శివ సింగ్, తిరుపతి సీనియర్ నాయకులు,సుధాకర్ రాజేష్, అరుణ్ కృష్ణ,బన్నీ, కిశోరె, ఈశ్వరయ్య,సతీష్,నర్సింగ్ నాయక్,స్థానిక నేతలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్బిఐ ఒఎ అసిస్టెంట్ జనరల్ సెక్రటరీగా షేక్ ఇబ్రహీం




**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,జూన్22:** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆఫీసర్స్ అసోసియేషన్ హైదరాబాద్ సర్కిల్ ఎన్నికలలో షేక్ ఇబ్రహీం ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, మహబూనగర్ జిల్లాలకు అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ గా అత్యధిక మెజారిటీ తో గెలవడం జరిగింది.తిరుమలాయపాలెం మండలం గోల్ తండా పంచాయతీ శివారు జింకల గూడెం గ్రామానికి చెందిన షేక్ ఇబ్రహీం గతంలో ఎస్బిఐ చర్చి రోడ్ శాఖ లో ఫీల్డ్ ఆఫీసర్ గా నెల్లికుదురు మేనేజర్ గా తల్లాడ మేనేజర్ గా ప్రజలకు మంచి సేవలు అందించి ప్రస్తుతం ఎస్బిఐ ఖమ్మం మెయిన్ బ్రాంచ్ లో మేనేజర్ గా పని చేస్తున్నారు.బ్యాంక్ ఆఫీసర్స్,ప్రభుత్వ ఉద్యోగులు,మిత్రులు,ప్రజలు,బంధువులు అభినందన లు తెలియజేశారు.

# ఎంపి మల్లు రవిని ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ శ్రేణులు



**తొలి అక్షరం/జడ్చర్ల టౌన్,జూన్22:** నాగర్ కర్నూల్ ఎంపి డాక్టర్ మల్లు రవి ని జడ్చర్ల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జడ్చర్ల పట్టణంలోని నేతాజీ చౌరస్తా ఘనంగా సన్మానించారు.నాగర్ కర్నూల్ ఎంపి గా ఎన్నికైన తర్వాత తొలిసారిగా జడ్చర్ల కు వచ్చిన మల్లు రవిని జడ్చర్ల కొత్త బస్టాండ్ లో ఘన స్వాగతం పలికారు.అక్కడి నుంచి భారీ ర్యాలీగా బయలుదేరి నేతాజీ చౌరస్తాలో గజామాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎంపి మల్లు రవి మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన అందిస్తుందని ఆయన ఎంపి మల్లు రవి అన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రహిమొద్దిన్,రమేష్, కుమ్మరి రాజు,కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు మిన్ హజ్,బుర్ల వేంకటయ్య,నిత్యానందం,బాద్మి శివకుమార్,కట్రేపల్లి లక్ష్మయ్య,పెద్ది పెంటయ్య, నిత్యానందం అశోక్,ఖాజపాషా,పెద్ది బాలకృష్ణ, నసీర్,సిరాజ్,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు రుణమాఫీ చేయడం చారిత్రాత్మకం

**- కాంగ్రెస్ సీనియర్ నాయకులు బి-బ్లాక్ అధ్యక్షులు కందిమల్ల వీరబాబు**



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి (సైదులు), జూన్22:** కాంగ్రెస్ ఏర్పడిన ఆరు నెలలకు లోపే రైతులకు రుణమాఫీ చేయడం చారిత్రాత్మకమని మధిర నియో జకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బి బ్లాక్ అధ్యక్షులు కందిమల్ల వీరబాబు అన్నారు. వరంగల్ డిక్లరేషన్ లో భాగంగా రైతులకు ఇచ్చిన రెండు లక్షల రుణమాఫీ తెలంగాణ ముఖ్యమంత్రి ఒకే దఫాలో చేయడం హర్షనియమని అన్నారు.కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చిందంటే తప్పకుండా అమలు చేసి తీరుతుందని ధీమా వ్యక్తం చేశారు.

# వర్షంతో సంతలో ప్రాంగణం బురదమయం

**- అంబేద్కర్ సెంటర్ నుండి ఎంపీడీవో కార్యాలయం వరకు నిలిచిన నీరు - మూడు సంవత్సరాలుగా పట్టించుకోని అధికారులు**
**- గోదాములు లేక వ్యాపారుల అవస్థలు**



**తొలి అక్షరం/నర్సింహులపేట,జూన్22:** నర్సింహులపేట మండల కేంద్రంలో ప్రతి శనివారం నిర్వహించే కూరగాయల సంతల్లో వర్షపు నీరుతో అంబేద్కర్ సెంటర్ నుండి ఎంపీడీవో కార్యాలయం వరకు బురదమయంగా మారింది.శనివారం కురిసిన భారీ వర్షానికి ప్రయాణికులు,వ్యాపారస్తులు,ప్రజలు తీవ్ర అవస్థలకు గురయ్యారు.చిరువ్యాపారులు, వినియోగ దారులు ఈ సంతకే వస్తారు.ఇంతటి ప్రాధాన్యం ఉన్న సంతలో కనీస సౌకర్యాలు లేవు. వ్యాపారులకు శాశ్వత షెడ్లు,మంచినీటి సదుపాయం, మరుగుదొడ్లు లేకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు.పార్కింగ్ సౌకర్యం లేక ట్రాఫిక్ సమస్య లు ఎదురవుతున్నాయి.సుమారు రెండు వేల మంది వ్యాపారులు టార్పాలిన్లతో తాత్కాలిక దుకాణాలను ఏర్పాటు చేసుకున్నారు.గత మూడు సంవత్సరాల నుండి నేటికీ అధికారులు పట్టించుకోకపోవడం పలు విమర్శలకు దారితీసింది.పశువులు,కూరగాయల సంతల్లో పలు సమస్యలు నెలకొనడంతో ప్రజలు, వ్యాపారులు ఇబ్బందులు పడుతున్నారు.సంత ద్వారా ప్రతి సంవత్సరం లక్షల ఆదాయం వస్తున్న సంత పై అధికారుల దృష్టి సారించకపోవడంతో పలు చిరు వ్యాపారులు,ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. సంత నిర్వహించే గుత్తేదారులు ప్రతి శనివారం వారి నుండి వసూలు చేస్తున్న కనీస వసతులు కల్పించడానికి చర్యలు తీసుకోవడం లేదని పలువురు విమర్శిస్తున్నారు.షెడ్లు లేకపోవడంతో వర్షాలు కురిసినప్పుడు ఇబ్బందులు పడుతున్నామని,అలాగే సంత ప్రాంగణం బురద మయంగా మారడంతో వినియోగదారులు కూడా రావడం లేదని వ్యాపారులు వాపోతున్నారు.సంతల్లో కూడా కనీస సదుపాయాలు లేకపోవడంతో వ్యాపారులు,వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు.ఇప్పటికైనా పాలకులు అధికారులు స్పందించి వెంటనే చర్యలు చేపట్టాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

---

# బహుజన కులాలు విముక్తి చెందాలంటే అంబేద్కర్ ఇజమే శరణ్యం

**- బిఎస్పి పాలేరు నియోజవర్గ ఇన్చార్జి మట్టే నాగేశ్వరరావు**



**తొలి అక్షరం/తిరుమలయపాలెం,జూన్22:** బహుజన కులాలు మృతి చెందాలంటే అంబేద్కర్ నిజమే శరణ్యమని బిఎస్పి పాలేరు నియోజకవర్గ ఇన్చార్జి మట్టి నాగేశ్వరావు తెలిపారు.శుక్రవారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని అంబేద్కర్ జ్ఞాన పరివర్తన ప్రాంగణంలో జరిగిన సమావేశం లో మట్టే నాగేశ్వరావు మాట్లాడుతూ..భారతదేశంలోని బహుజన కులాలకు బానిస విముక్తి జరగాలంటే అంబేద్కరిజమే శరణ్యమని అన్నారు.మహనీయుల ఆలోచనలను ఆచరణ రూపంలో చేసి చూపించిన రాజకీయ పోరాట యోధుడు మాన్యవర్ కాన్షీరాం స్ఫూర్తి తో ఈ తెలంగాణ రాష్ట్రంలో బహుజన కులాల అందరిని ఏకం చేద్దామని పిలుపునిచ్చారు. మహనీయులు కలలు కన్నా మాన్య వర్ కాన్షీరాం గారు చెప్పిన ఈ భారతదేశాన్ని పరిపాలించడమే అంతిమ లక్ష్యమని చెప్పినారని అన్నారు.రాజ్యాధికారానికి రాని జాతులు అంతరించిపోతాయని తండ్రి బాబాసాహెబ్ తెలిపారని గుర్తు చేశారు.కాబట్టి యువతీ,యువకులు గొప్పగా ఉన్నత చదువులు చదివి వివిధ స్థాయిలో బాబాసాహెబ్ అంబేద్కర్ కలలు కన్న రాజ్య స్థాపనకు, సిద్ధంగా ఉండలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కొమ్ము పూలే,కే.వీరబాబు,ఎన్. సురేష్,కే.నితీష్, కే.కళ్యాణ్,కే.వినయ్,కే.ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

---

# ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలి

**- ప్రైవేట్ ల్లో25 శాతం సీట్లు పేద పిల్లలకు కేటాయించాలి**
**- ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి బానోతు వినోద్ కుమార్**




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),జూన్22:** నెక్కొండ మండల కేంద్రంలో ని ప్రైవేటువిద్యా సంస్థల్లో అధిక ఫీజుల పేరుతో తల్లి దండ్రుల నుంచి విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్న విద్యాసంస్థల పై విద్యా శాఖ అధికారులు తక్షణ మే చర్యలు తీసుకోని విద్యా సంస్థ ల గుర్తింపును రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ నెక్కొండ మండల కార్యదర్శి బానోతు వినోద్ కుమార్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా నెక్కొండ మండలంలోని ఎస్టి హాస్టల్లో ఎస్ఎఫ్ఐ నాయకులతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. విద్యా హక్కు చట్టం 2009 ని పకడ్బందీగా అమలు చేసి పేద,మధ్యతరగతి విద్యార్థులకు మెరుగైన విద్య అందేలా అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు.ప్రైవేట్ విద్యాసంస్ ల్లో పేద పిల్లలకు 25 శాతం సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ విషయానికి విద్యాశాఖ అధికారులను ఎన్నిసార్లు చెప్పినా కూడా పట్టించుకోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవడంలో విఫలమైనట్లయితే దశలవారీగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# వేప చెట్టు నుంచి కారుతున్న కల్లు



**తొలి అక్షరం/నర్సింహులపేట,జూన్22:** ఈత చెట్టుకో తాటి చెట్టుకో కల్లు రావడం సహజం కానీ వేపచెట్టుకు కల్లు ధారలు ధారలుగా కారడం మీరెక్కడయినా చూశారా..? మహబూబాబాద్ పట్టణంలో ఈ అద్భుతం జరిగింది.ఎక్కడా కనపడని వింత కాబట్టే జనం కూడా దీన్ని చూసేందుకు తండోపతండాలుగా తరలి వస్తున్నారు.చెట్టు పై భాగాన ఉన్నట్టుండి రంధ్రం పడటంతో మూడు రోజులుగా కల్లు ధారలా కారుతోంది.ఇది తెలిసి ప్రజలంతా ఆసక్తిగా చూస్తున్నారు.

# రైతు పక్షపాతి కాంగ్రెస్ పార్టీ

**- కాంగ్రెస్ ప్రభుత్వం రైతులందరికీ అన్ని విధాల అండగా ఉంటుంది**
**- నర్సంపేట టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి**




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో (సాంబ),జూన్22:** నెక్కొండ మండల కేంద్రంలో నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భక్కి అశోక్ ఆధ్వర్యంలో రైతు రుణమాఫీ పై రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి చిత్రపటానికి పాలబి, షేకం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నర్సంపేట టి పిసిసి సభ్యులు డోర్నకల్ నియోజకవర్గం కోఆర్డినేటర్ సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షపాతి అన్నారు.ఎన్నికల సమయ ంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలో భాగంగా రైతులకి రెండు లక్షల రుణమాఫీకి రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపడంతో నెక్కొండ మండల రైతుల పక్షాన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.రాష్ట్ర రైతు సోదరులకు కాంగ్రెస్ అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండి శివకుమార్,రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి,ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు,మండల నాయకులు కుసుమ చెన్నకేశవులు,కొల్లి వెంకట సుబ్బారెడ్డి,మెట్టు నరసింహారెడ్డి,నెక్కొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్,ఎండి అన్వర్,చల్లా పాపిరెడ్డి,గుంటుపల్లి ప్రభాకర్ రావు,రావుల నరసిం హారెడ్డి, పోలిశెట్టి భాను,రామారపు రాము, ముద్రబోయిన శ్రీకాంత్,పెండ్యాల రాజశేఖర,వద్దే సూర్య నారాయణ,ఈదునూరి ప్రభాకర్,జనగాం సాయన్న,వనం ఏకాంతం,వడ్డూరి కుమారస్వామి, తాళ్లపల్లి భాస్కర్,తాళ్లూరి తిరుపతి,పోరాండ్ల వీరస్వామి ఇటికాల సంజీవ,దేవన బోయిన విజేందర్, తోపనపల్లి మాజీ సర్పంచ్ ఫకీర్,ఎండి అఫ్జల్,ఎండి హమీద్,ముసిన సారయ్య,పెదకాసు మల్లయ్య,కందిక వెంకటయ్య,బొల్ల వీరస్వామి, రావులపల్లి రాజ్ కుమార్, చీర కిరణ్,అలంకానిపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు నీలం రవి,మంగిశెట్టి సారంగా,మదాసు సారంగపాణి,మంగిషెట్టి మధుసూదన్,రైతులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్‌లో నాలుగో తరగతి ప్రవేశాలకు ఎంపిక

**- మండల విద్యాశాఖ అధికారి గుగులోత్ రాము, ఫిజికల్ డైరెక్టర్ శంకర్ నాయక్**



**తొలి అక్షరం/నర్సింహులపేట,జూన్22:** హాకీంపేట, కరీంనగర్, ఆదిలాబాద్ రీజనల్ స్పోర్ట్స్ సెంటర్ స్పోర్ట్స్ కోటలో నాలుగో తరగతి ప్రవేశాలకు ఎంపిక నిర్వహిస్తున్నట్లు నర్సింహులపేట మండల విద్యాశాఖ అధికారి గుగులోత్ రాము,ఫిజికల్ డైరెక్టర్ శంకర్ నాయక్ లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం మాట్లాడుతూ...4వ తరగతి లో ప్రవేశాలకు మండల స్థాయిలో ఈ నెల 24న ఉదయం 11 గం.లకు నర్సింహులపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంపికలు జరుగుతాయని తెలిపారు.ఈ పోటీలలో 800 మీటర్ల రన్నింగ్,60 మీటర్ల శటిల్ రన్నింగ్, స్టాండింగ్ బోర్డు జంప్,మెడిసిన్ బాల్ పుట్,వరటికల్ జంప్,30 మీటర్ల ఫ్రేయింగ్ స్టార్ట్ లలో ఎంపిక లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.2024-25 విద్యా సంవత్సరంలో ప్రవేశం కోసం నాల్గోవ తరగతి చదివే విద్యార్థులు 1వ సెప్టెంబర్ 2015 నుండి 31వ ఆగస్టు 2016 మధ్యలో జన్మించిన వారై వుండాలని అన్నారు. ఎంపిక లో విద్యార్థులు స్టడీ సర్టిఫికేట్ తమ వెంట తీసుకొని రావాలని సూచించారు.మరిన్ని వివరాలకు పిడి శంకర్ నాయక్ నెం.9441770762 కు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవాలన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**తొలి అక్షరం/పర్వతగిరి,జూన్22:** తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మేనిఫేస్టో లో భాగంగా రైతు రుణమాఫీ హామీతో రైతులు ఏకపక్షంగా కాంగ్రెస్ పార్టీకీ అధికారం ఇచ్చారని రైతుల పక్షపాతిగా రుణమాఫీ పై సియం రెవంత్ రెడ్డి క్యాబినెట్ సమావేశంలో తిర్మాణం చెయ్యడం హర్షనీయం అని జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రైతు రుణమాఫీ అంశానికి సంబంధించి సిఎం క్యాబినేట్ లో తిసుకున్న నిర్ణయం ఇచ్చిన మాట ప్రకారం సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారని,సోనియా మాట ఇస్తే శిలాశాసనమేనన్నారు.అదే తరహాలో రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని సియం రెవంత్ రెడ్డి హామీ ఇచ్చారని,అందుకే మంత్రివర్గం రుణమాఫీ నిర్ణయం తీసుకుందని వెల్లడించారు. 2018 డిసెంబర్ 12 నుంచి 2023 డిసెంబర్ 9 వరకు ఉన్న రుణాలన్నీ ఏక కాలంలో మాఫీ చేస్తామని తెలిపిన ముఖ్యమంత్రి తెలిపారని అన్నారు.ఈ సందర్భంగా సియం రెవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసి బాణాసంచా కాల్చి కేకులు కోసి సంబరాలు చేశారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్, పర్వతగిరి పట్టణ అధ్యక్షులు కుసం రామచందర్, చౌటపల్లి సొసైటీ చైర్మన్ గొర్రె దేవేందర్, మార్కెట్ మాజీ డైరెక్టర్ పిన్నింటి సునీల్ రావు,కల్లెడ సొసైటీ డైరెక్టర్ జూలపల్లి గంగాధర్ రావు,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మాసాని సువర్ణ,రంగు జనార్ధన్, రంగు రంజిత్ మైనారిటీ నాయకులు అక్బర్ పాషా వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు ఆబర్ల రవి,యాకుబ్ పాషా, రమేష్, యాకూ,రామారావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాసాని యాకూబ్,నరకుడు రవీందర్, బోట్ల వెంకన్న,పోకల శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ అంటేనే కర్షకుడి ప్రభుత్వం

**- రైతు ఋణమాఫీ రైతులకు వరం**

**- జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సోమిరెడ్డి**



**తొలి అక్షరం/నర్సింహులపేట,జూన్22:** ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతు రుణమాఫీకి సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కేబినెట్ ఆమోదం తెలిపిందని, రైతుల కళ్ళల్లో ఆనందం చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బొబ్బ సోమిరెడ్డి అన్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీల్లో ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన విషయం అందరికీ తెలిసిందేనని ఆయన అన్నారు. ముఖ్యంగా రైతులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న రుణమాఫీ కి సంబంధించి కేబినెట్ ఆమోదం తెలిపిందని త్వరలోనే రైతులకు శుభవార్త ముఖ్యమంత్రి అందించనున్నారన తెలిపారు.శుక్రవారం జరిగిన కేబినెట్ సమావేశంలో రుణమాఫీ పై సీఎం కీలక నిర్ణయం తీసుకున్నారని, 2023 డిసెంబర్ 9 కి ముందు తీసుకున్న రుణాలను మాఫీ చేయాలని మంత్రివర్గం తీర్మానించడం సంతోషకరమైన విషయమని అయన అన్నారు. రైతు రుణ మాఫీ కొరకు సుమారు 40,000 కోట్లు అవసరమవుతాయని అంచనా వేస్తున్నారని ఆయన తెలిపారు. వీటితోపాటు గతంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను కూడా అమలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, రైతుల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఆయన అన్నారు. రైతు కంట నీరు పెట్టకుండా వారి వ్యవసాయానికి కావలసిన రుణాలను మళ్ళీ బ్యాంకులో నుండి తీసుకొని తమ పంటలను సంతోషంగా రైతులు వేసుకోవచ్చు అని ఆయన తెలిపారు. రైతు రుణమాఫీ విషయంలో ఇంత మంచి నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రికి మహబూబాబాద్ జిల్లా మరియు డోర్నకల్ నియోజకవర్గం నర్సింహులపేట మండలం ప్రజల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నానని ఆయన అన్నారు.

# హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుంటుంది

**- బచ్చోడు గ్రామంలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ- 40 మంది లబ్ధిదారులకు పంపిణీ చేసిన మంత్రి పొంగులేటి - రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**





**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,జూన్22:** రాష్ట్రంలో రైతాంగానికి రూ.31 వేల కోట్లతో రైతుల రుణమాఫీ జరుగుతుందని హామీల నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుంటుందని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.శనివారం మండల పరిధిలోని మండలం బచ్చోడు హస్నాబాద్ లక్ష్మీదేవికి పల్లి తండా సుబ్లేడు మేడిపల్లి ఆయా గ్రామంలో పర్యటించిన ఆయన 40 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రుణమాఫీ కోసం అన్ని సమకూరుస్తున్నామన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో వచ్చే నెల జూలై నుంచి రుణమాఫీ అమలవుతుందని తెలిపారు. రూ.31 వేల కోట్లతో రైతుల రుణమాఫీ జరుగుతుందని వెల్లడించారు.ఇందిరమ్మ ఇళ్లు అర్హులైన పేదవాళ్లకు ముందు మంజూరు చేస్తామన్నారు.మండల తహసిల్దార్ పివి రామకృష్ణ, ఎంపీడీవో శేషాద్రి కాంగ్రెస్ జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ, రామ సహాయం నరేష్ రెడ్డి జెడ్పిటిసి బెల్లం శ్రీనివాస్,ఎంపీపీ బోడ మంగీలాల్, మాజీ సర్పంచ్ రామ సహాయం హరిత రెడ్డి ప్రముఖ న్యాయవాది సహాయం అరవింద్ రెడ్డి మిరియాల విక్రమ్ రెడ్డి పోట్ల కిరణ్ లంజపల్లి శ్రీనివాస్ మోర విజయపాల్ రెడ్డి దూదిమెట్ల వెంకట్ జాల కిరణ్ పల్లె మల్లయ్య కొజ్జా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలి

**- రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క**



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(సైదులు),జూన్22:** ఐడిఓసిలోని సమావేశ మందిరంలో వివిధ శాఖల సమీక్షా సమావేశానికి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధ్యక్షతన ముఖ్య అతిదిగా రాష్ట్ర మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్,ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచంద్రునాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు, మహబూబాబాద్ శాసనసభ సభ్యులు డాక్టర్ భూక్య మురళీ నాయక్, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య,మునిసిపల్ చైర్ పర్సన్ డాక్టర్ పాల్వాయి రాం మెహన్ రెడ్డి లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... గ్రామాల్లో ప్రత్యేక అధికారుల ద్వారా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రజల సమస్యలను పరిష్కరించేలా సమీక్షలు నిర్వహించి,టార్గెట్ లను నిర్దేశించుకొని పనిచేయాలని సూచించారు.ప్రభుత్వ పథకాలు న్యాయంగా లబ్ధిదారులకు అందేలా స్మార్ట్ గా ఆలోచించి టెక్నీకల్ గా పనిచేయాలని అన్నారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా ఉత్తమ విద్యను అందించే విధంగా అధికారులు పనిచేయాలని సూచించారు. ప్రతీ పాఠశాలలో మత్తు పదార్థాల పై అవగాహన తరగతులు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో ఐటిడిఏ పరిధిలోని మండలం కేంద్రాలలో గురుకులాలు,ఏకలవ్య పాఠశాలలో ట్రైబల్ వెల్ఫేర్ వసతి గృహాలలో చుట్టు పరిసరాల పరిశుభ్రత పై దృష్టి సారించాలని రోజు వారీగా హాస్టళ్లను తనిఖీ చేయాలని అదేవిధంగా ఉపాధ్యాయులు, సిబ్బంది సమయపాలన పాటించి విద్యాబోధన, నాణ్యమైన భోజనం అందించాలని, సరకుల అక్రమ రవాణా జరుగకుండా కఠినంగా వ్యవహరించి అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.నకిలీ విత్తనాలపై దృష్టి సారించి జిల్లాలోని టాస్క్ ఫోర్స్ అధికారులు తనిఖీలు నిర్వహించాలని, ఎరువుల, విత్తనాల కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా సాంక్షన్ అయి ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని, ఎక్కువగా పెండింగ్ ఉన్న పనులలో కాంట్రాక్టర్లకు నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు. కల్వర్టు నిర్మాణ పనులకు ఆటంకం కలుగకుండా ఫారెస్టు డిపార్ట్మెంట్ సమన్వయం తో పనుల పూర్తికి సహకరించాలని అన్నారు. సంక్షేమ శాఖ ద్వారా అంగన్వాడీ పాఠశాలల్లో పరిశుభ్ర వాతావరణం, నాణ్యమైన ఆహారం పిల్లలకు అందించాలని, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ సెగ్రిగేషన్ షెడ్లు, పల్లె ప్రకృతి వనాలు, నర్సరీల ద్వారా మొక్కలు అందుబాటులో ఉంచుకొని, గ్రామానికి చివరలో పండ్ల మొక్కలను నాటేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మహిళ ఆర్థికాభివృద్ధి కోసం మహిళా సంఘాలకు ప్రభుత్వం ద్వారా ఆమోదించిన యూనిట్లకు బెనిఫిషరీస్ గుర్తింపు త్వరగా జరగాలని అన్నారు. జిల్లాలో మహిళా క్యాంటీన్‌లను ప్రారంభించడానికి అనువైన స్థలాలను గుర్తించాలని అన్నారు. మహిళల ఆర్థికాభివృద్ధికి తోడ్పడేందుకు వారికి అన్ని విధాల సహాయ సహకారాలు అధికారులు అందించాలన్నారు. జిల్లాలో గంజాయి నిర్మూలనకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని, నిరంతరం గస్తీ నిర్వహించాలని, గంజాయి కేంద్రాలను గుర్తించాలని అన్నారు. చిన్న పిల్లలపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ప్రత్యేక కార్యాచరణ తయారు చేసుకోవాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని పోలీసు అధికారులకు సూచించారు. ఎంపి పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ.... గ్రామాలలో వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, గవర్నమెంట్ దవాఖాన కు వచ్చే రోగులతో నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని,డాక్టర్లు పేషెంట్లకు జబ్బులకు తగ్గట్టుగా మందులుగాని, ట్రీట్మెంట్ గాని ఇవ్వాలని మోతాదుకు మించి డోసు ఇవ్వకూడదని అన్నారు. అధికారులు స్కానింగ్ సెంటర్ల పై నిఘా పెట్టాలని, తనిఖీలు నిర్వహించాలని, మేల్, ఫీమేల్ నిష్పత్తి పై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని అన్నారు.ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రాంచంద్రునాయక్ మాట్లాడుతూ జిల్లాలోని పలు మండలాలలో ట్రాన్స్కో అధికారులు వ్రేలాడే కరెంటు తీగలను సరిచేయాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని ప్రమాదవశాత్తు జరిగే మరణాలను నివారించాలని,నిరంతర నాణ్యమైన విద్యుత్ సరఫరా కు చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు ఏమేమి పంటలు వేస్తే లాభదాయకంగా ఉంటుందో అవగాహన కల్పించాలని, భూ పరీక్షల నమూనాలను సేకరించాలని అన్నారు. అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి స్కీం ఎక్కువ మందికి లబ్దిచేకూరేలా చూడాలని మంత్రిని కోరారు.ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు మాట్లాడుతూ అధికారులు సామాజిక భాధ్యతో పనిచేయాలని విద్య, వైద్యంపై నిర్లక్ష్యం వహించకుండా పనిచేయాలని అన్నారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి అవసరాలను తీర్చాల న్నారు. రౌడీ షీటర్లపై, భూకబ్జా దారులపై ఉక్కుపాదం మోపాలని, ప్రత్యేక శ్రద్ధ వహించి జిల్లా లో క్రైమ్ రేటును తగ్గించాలని అన్నారు.మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ గ్రామాల్లో నర్సరీలలో ఉన్నటువంటి పండ్ల మొక్కలు నాటే విధంగా చర్యలు చేపట్టాలని, గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా గ్రామ అవసరాలకు ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో అవసమైన పనులను చేపట్టాలన్నారు. గ్రామ సభలు నిర్వహించి గ్రామానికి అవసరమైన పనులను ఆమోదించి పనిచేయాలని అన్నారు. జిల్లాలో సికిల్ సెల్ వ్యాధి బారిన పడిన వారిని ప్రత్యేక దృష్టితో తగు జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన పరచాలని అన్నారు. గ్రామాల్లో క్యాంపులను నిర్వహించి ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని అన్నారు. వైద్యులు హాస్టళ్లను తనిఖీ చేసి విద్యార్థులకు ఆరోగ్య పరమైన పలు సూచనలు, సలహాలు ఇవ్వాలని అన్నారు.ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ గ్రామాలలో వర్షాకాల ప్రభావం వలన ప్రజలు జబ్బుల బారిన పడకుండా అధికారులు త్రాగునీరు, పరిశుభ్రతపై ద్రుష్టి సారించాలని మండల వైద్య కేంద్రాలలో ఎప్పటికప్పుడు అవసరమైన మందులు అందుబాటులో ఉండే విధంగా వైద్యాధికారులు చూసుకోవాలని సూచించారు.జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లా లోని అన్ని పాఠశాలల్లో విద్యార్థుల చదువుపట్ల ప్రత్యేక దృష్టి సారించామని, ముఖ్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా అమ్మ ఆదర్శ పాఠశాలల్లో అన్ని మౌలికమైన,వసతులతో కూడిన విద్యా బోధన, పరిశుభ్రమైన వాతావరణంలో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, జిల్లాలో పదవ తరగతి పరీక్షల ఫలితాల్లో ఉత్తమంగా వచ్చాయని, అదే విధంగా పాఠశాలల ప్రారంభానికి ముందే విద్యార్థులకు బుక్స్, యూనిఫామ్స్ పంపిణీ చేయడం జరిగిందని, మహిళల ఆర్థిక అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకు ంటున్నామని అన్నారు. వర్షాకాలం దృష్ట్యా గ్రామాలలో పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి సారించామని, అంగన్ వాడీ లు, నర్సరీలలో పండ్ల చెట్లను పెంచేలా చర్యలు తీసుకుంటామని, వైద్య ఆరోగ్య శాఖ ద్వారా వర్షాకాలంలో సీజనల్ వ్యాధులపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించడం జరిగిందని, గ్రామాలలో ప్రత్యేక అధికారులతో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పనులు సజావుగా సాగేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.ఈ సమావేశం లో డిఎఫ్ఓ బత్తిని విశాల్,రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్, అదనపు ఎస్పీ చెన్నయ్య, జెడ్పీ ఇంచార్జి సీఈఓ నర్మద,పంచాయతీ రాజ్ ఎస్ఈ సురేష్,వివిధ శాఖల అధికారులు,మండల అధికారులు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

**తొలి అక్షరం/పాపన్నపేట,జూన్22:** రాష్ట్ర ప్రభుత్వం ఏలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని పాపన్నపేట మండలం సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు కుమ్మరి జగన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు, గతంలో రాజశేఖర్ రెడ్డి, కేసిఆర్ కాలంలో ఏలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు, ఇప్పుడు అలాగే చేయాలన్నారు. తెల్లరేషన్ కార్డు నిబంధన పెడతారంటూ లీకులు వస్తున్నాయని, అలా పెడితే అర్హులైన రైతులు చాలామంది నష్టపోయే ప్రమాదం ఉందని ఆయన అన్నారు. బేషరతుగా గత ప్రభుత్వాల మాదిరిగా రుణమాఫీ చేయాలన్నారు. అంతేకాకుండా కెసిఆర్ కాలంలో మే నెలలోనే రైతులకు రైతుబంధు నిధులు విడుదల చేసే వారిని దీంతో రైతులు వ్యవసాయ పనులు చేసుకునేవారని, ప్రస్తుతం జూన్ ముగుస్తున్నప్పటికీ రైతుబంధు నిధులు జమ కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, అంతేకాకుండా వృద్ధాప్య పెన్షన్ సైతం గత రెండు నెలలుగా అందక వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,ఇకనైనా పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## రహదారికి అడ్డుగా ఉన్న మొక్కలను తొలగించిన సీఐ, ఎస్సైలు

**- ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు**

**- అభినందిస్తున్న నెక్కొండ ప్రజానీకం**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),జూన్22:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని పలు గ్రామాలకు మండల కేంద్రంతో లింకుగా ఉన్న ప్రధాన రహదారుల చెట్లను తొలగిస్తూన్న పోలీసులు మూల మలు పులలో వర్షాకాలం ప్రారంభం కావడంతో విపరీతమైన చెట్లు పెరిగి మూలమలుపుల వద్ద ప్రమాదాలు జరగుతున్నందుని ఈ సమస్యను దృష్టిలో పెట్టుకొని నెక్కొండ పోలీసులు సిఐ చంద్రమోహన్, ఎస్సై మహేందర్ ల ఆధ్వర్యంలో పనికర,దీక్షకుంట, నర్సంపేట వెళ్లే రహదారి మూలమలుపుతో పాటు పలు గ్రామాలలో మూలమల వద్ద దారికి అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను నరికి వేసి మూలమల వద్ద జెసిపి ల తో చదునుచేసి ప్రయాణికులకు వాహన దారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేసిన నెక్కొండ పోలీసులు.పోలీసులు ప్రజలకు చేస్తున్న శ్రమదానానికి పలు వర్గాల ప్రజలు నెక్కొండ పోలీసుల సేవలను ప్రశంసించారు.ఈ సేవా కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,కానిస్టేబుల్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇన్స్పైర్ మనాక్ 22-23 జాతీయ స్థాయికి నెక్కొండ విద్యార్థి

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),జూన్22:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నెక్కొండ ఇన్స్పైర్ మనాక్ 22-23 నుండి జాతీయ స్థాయికి నెక్కొండ విద్యార్థి ప్రాజెక్టు,రివర్ రెన్యూ రోవర్(రివర్ క్లీనర్ బోట్) ఎంపిక చేయడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగారావు తెలిపారు ఇందులో భాగంగా గైడ్ టీచర్ విశ్వప్రసాద్ ఆధ్వర్యంలో విద్యార్థి నిఖిల్ వర్మ ఈ ప్రాజెక్టును తయారు చేయడం జరిగినది ప్రస్తుత నాగరిక ప్రపంచంలో ప్లాస్టిక్ వినియోగం బాగా పెరిగిపోయింది విచ్చలవిడి ప్లాస్టిక్ ను తగ్గించడానికి రివర్ క్లీనర్ బోట్ అనే పరికరం ద్వారా చెరువు నీటిని వడబోయడం వలన పేరుకుపోయిన ప్లాస్టిక్ ను తగ్గించదానికి అవకాశంఉంటుందని గైడ్ టీచర్ వివరించారు దీనితో చెరువు నీరు వడాపోయబడి నీటిలో జీవ రాశికి ఎలాంటి హాని కలుగదని గైడ్ టీచర్ సూచించారు.ఈ సందర్భంగా ఈ ప్రాజెక్టు కు రూపకల్పన చేసిన గైడ్ టీచర్‌ను విద్యార్థిని ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు అభినందించారు.





## అట్లుంటది మరి.. కల్కిలో స్టార్ల రెమ్యూనరేషన్ ఎంతో తెలిస్తే.. షేక్ అవ్వాల్సిందే..

ప్రస్తుతం ఎవరి నోట విన్న ప్రభాస్ కల్కి 2898 ఏడీ గురించే.. దేశవ్యాప్తంగానే కాదు.. ప్రపంచ వ్యాప్తంగా ఈ మూవీ కోసం కళు కాయలు కాచేలా ఎదురుచూస్తున్నారు.అదీగాక ఇప్పటికే భారీ హైప్ దక్కించుకున్న ఈ రోజుకో అప్డేట్‌తో వచ్చి అందరిలోనూ ఆసక్తి రేకెత్తిస్తోంది.కల్కి లో పెద్ద పెద్ద నటులు ఉన్న సంగతి తెలిసిందే. ప్రభాస్, అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, రానా, దీపికా పదుకొనే, దిశా పటానీ వంటి స్టార్ నటీ నటులు ఇందులో కీలక పాత్రలు పోషిస్తున్నారు. అందువల్ల కల్కి పై అంచనాలు తారా స్థాయిలో ఉన్నాయి.కల్కి లో ప్రభాస్ లుక్ మాత్రం వేరే లెవెల్ అనే చెప్పాలి. ఇప్పటి వరకు ఎన్నడూ చూడని లుక్‌లో ప్రభాస్‌ను చూసి సినీ అభిమానులు ఫుల్ ఖుష్ అయిపోయారు. ప్రభాస్ అన్నాన మజాకా అంటూ ప్రశంసలు కురిపించారు.ఇది ఇలా ఉంటే ఈ మూవీ తెరకెక్కించడానికి అయ్యే ఖర్చు కూడా భారీ స్థాయిలో ఉండటం చూసి అంతా షాక్ అవుతున్నారు.





## నోరు మూసుకొని పో.. ఎక్కువ మాట్లాడితే తాట తీస్తానంటూ శృతి హాసన్ వార్నింగ్..!

కమల్ గారాల పట్టి శృతి హాసన్ ఇప్పుడు సింగిల్. ఆమె కొద్ది రోజుల క్రితం శాంతను హాజరికాతో బ్రేకప్ చెప్పి ఇప్పుడు నెటిజన్స్‌తో చిట్ చాట్ చేస్తూ సరదాగా గడుపుతుంది.శృతి..అనతి కాలంలోనే స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. తెలుగు, తమిళ, హిందీ భాషల్లో నటించి మంచి పాపులారిటీని తెచ్చుకుంది. ముఖ్యంగా పవన్ కల్యాణ్‌తో నటించిన గబ్బర్ సింగ్, మహేష్‌తో శ్రీమంతుడు సినిమాలు సూపర్ హిట్ కావడంతో శృతి హాసన్ రేంజ్ అమాంతం పెరిగిపోయింది. బాలీవుడ్‌లో కూడా ఈ భామ సందడి చేసింది. అయితే స్టార్ హీరోయిన్‌గా ఎక్కువ కాలం కొనసాగుతుందనుకున్న శృతి హాసన్ కెరీర్ గాడి తప్పింది.దీనికి కారణం తన వ్యక్తిగత జీవితమే అంటోంది ఈ భామ. వరుస సినిమాలతో బిజీగా ఉన్న సమయంలోనే మైఖేల్ కొసలే అనే వ్యక్తితో శ్రుతి హాసన్ డేటింగ్ చేసింది. పెళ్లికి ముందే ఇద్దరు కలిసి ఒకే ఇంట్లో కాపురం కూడా పెట్టారు. కొన్నాళ్లు బాగానే సాగిన వీరి రిలేషన్‌షిప్‌కు 2019లో తెరపడింది. విభేదాలు తలెత్తడంతో మైఖేల్ కొసలేకు శ్రుతి హాసన్ బ్రేకప్ చెప్పేసింది.ఆ తర్వాత ముంబైకి చెందిన డూడుల్ ఆర్టిస్ట్ శాంతను హజారికతో శృతి యవ్వారం నడిపింది. ఇద్దరు కలిసి ఒకే ఇంట్లో ఉన్నారు. కొన్ని కారణాల వలన అతనికి బ్రేకప్ చెప్పింది. అయితే శృతి హాసన్ ఎప్పటికప్పుడు తన సినిమా విశేషాలతో పాటు, వ్యక్తిగత విషయాలను కూడా అభిమానులతో షేర్ చేస్తుంటుంది.తాజాగా అభిమానులతో ముచ్చటించిన శృతి హాసన్.. ఓ వ్యక్తి అడిగిన ప్రశ్నకు తనదైనశైలిలో సమాధానం ఇచ్చింది. శృతి హాసన్‌ను ఓ నెటిజన్ సౌత్ ఇండియన్ యాసలో ఏదైనా చెప్పవా? అని అడగడం జరిగింది. ఓకే ఈ రకమైన జాతి వివక్షను అస్సలు సహించను. మమ్మల్ని చూసి ఇడ్లీ, దోస, సాంబార్.. ఇలాంటి పేర్లతో పిలిస్తే మేము ఊరుకోము. మీరు మమ్మల్ని అనుకరించలేరు. కాబట్టి మాలాగ ఉండాలని ట్రై చేయకండి. ఎలా పడితే అలా పిలిస్తే దాన్ని కామెడీగా తీసుకోము. సౌత్ ఇండియన్ భాషలో ఏదైనా చెప్పమని అడిగావు కదా.. నోరు మూసుకుని వెళ్లు" అంటూ శృతి కాస్తా ఘాటుగానే రియాక్ట్ అయింది. శృతి కామెంట్స్ ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి.



## అరియానా అందాల ఎటాక్.. అది నడుమా.. నయాగారమా..!

తెలుగు బిగ్ బాస్ గేమ్ షోతో చాలా మంది మంచి క్రేజ్ సొంతం తెచ్చుకున్నారు. అలాంటివారిలో అరియానా గ్లోరీ. ఈ అమ్మడి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు.బిగ్ బాస్ కు రాక ముందు అర్జీవితో ఓ ఇంటర్వ్యూ చేసింది.తెలుగు బిగ్ బాస్ గేమ్ షోతో చాలా మంది మంచి క్రేజ్ సొంతం తెచ్చుకున్నారు. అలాంటివారిలో అరియానా గ్లోరీ. ఈ అమ్మడి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. బిగ్ బాస్ కు రాక ముందు అర్జీవితో ఓ ఇంటర్వ్యూ చేసింది.





## సమయం విలువ తెలుసుకున్న దివి.. ఈవెంట్‌లో శ్రద్ధా సందడి

"సమయం విలువైందని ఎవరో చెప్పారు. నీ కోసం ఎదురుచూస్తుంటే ఇప్పుడర్థమవుతోంది" అంటూ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో రాసుకొచ్చింది దివి.ఆ ఎదురుచూపులు ఎవరి కోసమో చెప్పలేదుగానీ.. తన అందమైన స్టిల్ పోస్ట్ చేసింది.ఓ ఈవెంట్‌లో సందడి చేసిన శ్రద్ధాదాస్ అక్కడ తీసుకున్న ఫొటోను ఫ్యాన్స్‌తో పంచుకుంది.రాశీసింగ్ బ్లూ కలర్ శారీలో ఫొటోషూట్‌లో పాల్గొంది.దివి



## కుర్రహీరోయిన్స్ కుళ్ళుకునేలా ఆకట్టుకుంటున్న మీనా..

మీనా తెలుగు, తమిళ చిత్రాలలో బాలనటిగా సినీరంగ ప్రవేశము చేసింది. బాలనటిగా రజినీకాంత్, కమలహాసన్ తదితర నటులతో నటించి ఆ తరువాత కథానాయికగా యెదిగింది.ఈమె నటించిన తమిళ ల్లో ముత్తు, యజమాన్, వీరా, అవ్వై షణ్ముగి మంచి విజయాలు సాధించాయి.అలనాటి అందాల తారల్లో మీనా ఒకరు. ఈ ముద్దుగుమ్మ ఎన్నో సూపర్ హిట్ ల్లో నటించి ప్రేక్షకులను అలరించారు. మీనా తెలుగు, తమిళ, మలయాళం రంగములలో పేరుతెచ్చుకొన్నది.